సంపుటి :02 సంచిక :63 పేజీలు :05

అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

వెల ₹5

సోమవారం 21, ఏప్రిల్ 2025

# కలకలం

- నాలుగు జిల్లాల్లో ఏసీబీ మెరుపు దాడులు
- ఏసీబీ వలకు చిక్కిన అధికారులు, ఉద్యోగులు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఐ, రంగారెడ్డి జిల్లాలో డీఈఈ
- జనగామ జిల్లాలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్
- నిజామాబాద్ జిల్లాలో సీనియర్ అసిస్టెంట్
- ఏడుగురిని అరెస్టు చేసిన ఏసీబీ

05








# వసూళ్ల పర్వం

- మేడిపల్లి టోల్ ప్లాజాలో అదనంగా కాజేస్తున్నారు...
- వాహనాదారుల ఖజానాకు చిల్లుపడుతున్న తీరు
- రోజుకు అధిక ఛార్జీల పేరుతో రోజుకు వేలల్లో దండుకుంటున్న వైనం
- లబోదిబోమంటున్న వాహనాదారులు
- చక్రం తిప్పుతున్న టోల్ గేట్ నిర్వాహకులు

05

# మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

- ఝార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్
- 8 మంది మావోయిస్టులు మృతి
- మృతుల్లో రూ.కోటి రివార్డు ఉన్న పార్టీ అగ్రనేత


03



# రేపే ఇంటర్ ఫలితాలు


మధ్యాహ్నం 12 గంటలకు విడుదల

## 108 డ్రైవర్ పై వేటు




- చర్యలకు ఆదేశించిన డీఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య
- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్

04




# కేసీఆర్ స్పీచ్ పై ఆసక్తి

- రేపు మధ్యాహ్నం ఎల్కతుర్తికి కేటీఆర్ రాక
- క్షేత్రస్థాయిలో సభ ఏర్పాట్ల పరిశీలన జన సమీకరణపై సమీక్షకు నిర్ణయం
- రజతోత్సవ సభ ఏర్పాట్లకు దూరంగా హరీష్ రావు
- ఇప్పటివరకు తన్నీరు సభ ఏర్పాట్ల వద్దకు రాకపోవడంపై చర్చ

02

రజతోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం వద్ద సుమారు 1500 ఎకరాల విస్తీర్ణంలో ఈ సభ నిర్వహణ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఈ సభ నిర్వహణ ఏర్పాట్లపై పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీఆర్ఎస్ నేతలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశమై సమీక్షలు జరిపారు. బీఆర్ఎస్ ఆవిర్భవించి 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న దరిమిలా రజతోత్సవ సభ సక్సెస్ లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ఈ బహిరంగ సభ కోసం మూడు వేల బస్సులు కేటాయించాలని కోరుతూ కొద్దిరోజుల క్రితం బీఆర్ఎస్ నాయకత్వం ఆర్టీసీని కోరింది. మరో 6000 ప్రైవేట్ బస్సులతోపాటు వ్యాన్లు, ఇతర వాహనాలను జన సమీకరణ కోసం సమకూర్చాలని నిర్ణయించింది. పార్టీ అధిష్టానం ఆదేశాలతో బీఆర్ఎస్ లోని ముఖ్య నేతలు కొందరు ఎల్కతుర్తి మండల కేంద్రం వద్ద సభ నిర్వహణ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, సతీష్ కుమార్, రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు, ఆ పార్టీ నేతలు బాలమల్లు, కే వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు ఎల్కతుర్తిలోనే మకాం వేసి సభ నిర్వహణ ఏర్పాటు పనులను ముందుకు నడిపిస్తున్నారు. - అక్షరదర్బార్, ఎల్కతుర్తి



- సుమారు 1500 ఎకరాల్లో రజతోత్సవ సభ ఏర్పాట్లు
- ఇందులో 169 ఎకరాల్లో సభస్థలి.. మొదలైన బారికేడ్ల నిర్మాణం
- పార్టీ అధినేత సహా 450 మంది ముఖ్య నేతలు కూర్చునేలా సిద్ధమవుతున్న వేదిక
- దాదాపు 1300 ఎకరాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, రహదారులు
- నిన్నటి వరకు పంటలతో ఉన్న భూములు నేడు బహిరంగ సభ నిర్వహణకు రెడీ
- క్షేత్రస్థాయిలో నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పార్టీ ముఖ్య నేతలు

## ఫిర్యాదులను వెంటనే
# పరిష్కరించాలి : ఎస్పీ



అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: ప్రజలు పోలీస్ స్టేషన్ లో ఇచ్చే పిర్యాదులను వెంటనే పోలీస్ అధికారులు పరిష్కరించాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పోలీసు అధికారులను ఆదేశించారు. సామాన్యులు నిర్భయంగా పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదులు అందజేయాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ లో కార్యక్రమంలో భాగంగా ఎస్పీ 18 మంది బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం పిర్యాదిదారుల సమస్యలను వేగవంతగా పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## 23న భూ భారతిపై
# అవగాహన సదస్సు



అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: ఈనెల 23న మొగుళ్ళ పల్లి మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో భూభారతి ఆర్ఓఆర్ చట్టం 2025 పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మొగుళ్ళ పల్లి తహసిల్దార్ జాలి సునీత తెలిపారు సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మొగుళ్ళ పల్లి మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.



# కేసీఆర్ స్పీచ్ పై ఆసక్తి



- రేపు మధ్యాహ్నం ఎల్కతుర్తికి కేటీఆర్ రాక
- క్షేత్రస్థాయిలో సభ ఏర్పాట్ల పరిశీలన జన సమీకరణపై సమీక్షకు నిర్ణయం
- రజతోత్సవ సభ ఏర్పాట్లకు దూరంగా హరీష్ రావు
- ఇప్పటివరకు తన్నీరు సభ ఏర్పాట్ల వద్దకు రాకపోవడంపై చర్చ
- సుమారు 1500 ఎకరాల్లో రజతోత్సవ సభ ఏర్పాట్లు
- ఇందులో 169 ఎకరాల్లో సభస్థలి.. మొదలైన బారికేడ్ల నిర్మాణం
- పార్టీ అధినేత సహా 450 మంది ముఖ్య నేతలు కూర్చునేలా సిద్ధమవుతున్న వేదిక
- దాదాపు 1300 ఎకరాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, రహదారులు
- నిన్నటి వరకు పంటలతో ఉన్న భూములు నేడు బహిరంగ సభ నిర్వహణకు రెడీ
- క్షేత్రస్థాయిలో నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పార్టీ ముఖ్య నేతలు

**అక్షరదర్బార్, ఎల్కతుర్తి :**

రజతోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం వద్ద సుమారు 1500 ఎకరాల విస్తీర్ణంలో ఈ సభ నిర్వహణ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఈ సభ నిర్వహణ ఏర్పాట్లపై పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీఆర్ఎస్ నేతలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశమై సమీక్షలు జరిపారు. బీఆర్ఎస్ ఆవిర్భవించి 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న దరిమిలా రజతోత్సవ సభ సక్సెస్ లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. సభ విజయవంతంలో నేతల నుంచి మొదలుకొని కార్యకర్తల వరకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. జన సమీకరణకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, వేసవి దృష్ట్యా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ మేరకు ఆయా శాసనసభ నియోజకవర్గం పరిధిలో స్థానిక నాయకత్వం ఎల్కతుర్తి బహిరంగ సభ జయప్రదం కోసం సన్నాహక సమావేశాలు నిర్వహిస్తుంది. జనం బహిరంగ సభకు చేరుకునేలా వాహనాలను సమకూర్చే పనిలో తలమునకలైంది. ఈ బహిరంగ సభ కోసం మూడు వేల బస్సులు కేటాయించాలని కోరుతూ కొద్దిరోజుల క్రితం బీఆర్ఎస్ నాయకత్వం ఆర్టీసీని కోరింది. మరో 6000 ప్రైవేట్ బస్సులతోపాటు వ్యాన్లు, ఇతర వాహనాలను జన సమీకరణ కోసం సమకూర్చాలని నిర్ణయించింది. పార్టీ అధిష్టానం ఆదేశాలతో బీఆర్ఎస్ లోని ముఖ్య నేతలు కొందరు ఎల్కతుర్తి మండల కేంద్రం వద్ద సభ నిర్వహణ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, సతీష్ కుమార్, రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు, ఆ పార్టీ నేతలు బాలమల్లు, కే వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు ఎల్కతుర్తిలోనే మకాం వేసి సభ నిర్వహణ ఏర్పాటు పనులను ముందుకు నడిపిస్తున్నారు.

### - 1500 ఎకరాల్లో...

రజతోత్సవ సభ నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల కేంద్రం వద్ద సుమారు 1500 ఎకరాలను సేకరించింది. ఇందులో 169 ఎకరాలను సభాస్థలి కోసం కేటాయించింది. ఈ 169 ఎకరాల్లోనే పార్టీ అధినేత సహా 450 మంది ముఖ్య నేతలు కూర్చునేలా వేదిక సిద్ధం అవుతుంది. సభ స్థలి సమీపంలో చుట్టూ 4 చోట్ల పార్కింగ్ స్థలాలు రెడీ అవుతున్నాయి. మెదక్, సిద్దిపేట నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం ఒకచోట 350 ఎకరాల్లో, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి జిల్లాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం మరోచోట 450 ఎకరాల్లో, వరంగల్, ఖమ్మం తదితర ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం ఇంకోచోట 350 ఎకరాల్లో, జనగామ, స్టేషన్ గణపురం నియోజకవర్గాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం నాలుగోచోట సుమారు 100 ఎకరాల్లో లెవెలింగ్ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయి. పార్కింగ్ స్థలాల్లో రహదారులు సహా దాదాపు ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి. సభకు లక్షల మంది జనం హాజరవుతారని చెబుతున్న సభ కు తరలివచ్చే జనం కోసం సుమారు పది లక్షల వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లను సమకూర్చే పనిలో నేతలు ఉన్నారు.

### - దూరంగా హరీష్ రావు

అయితే బీఆర్ఎస్ కీలక నేతల్లో ఒకరైన సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి హరీష్ రావు ఈ బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లు మొదలైనప్పటి నుంచి కూడా ఇప్పటివరకు ఎల్కతుర్తిని సందర్శించకపోవడం, ఈ సభ నిర్వహణ ఏర్పాట్లకు ఆయన దూరంగా ఉండటం పార్టీలో చర్చనీయాంశమైంది. హరీష్ రావు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నియోజకవర్గం కలిగి ఉన్న సిద్దిపేట జిల్లా బహిరంగ సభ ఏర్పాట్లు జరుగుతున్న ఎల్కతుర్తి మండల కేంద్రానికి సుమారు 15 కిమీ దూరంలోనే ఉండటం గమనార్హం. ప్రధానంగా 27న జరిగే రజతోత్సవ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లాడతారనే అనే అంశం ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి రేపుతుంది. ఆయన సుధీర్ఘ కాలం తర్వాత ఈ సభ ద్వారా ప్రజల మధ్యకు వస్తుండటం విశేషం.

### - రేపు ఎల్కతుర్తికి కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మంగళ వారం ఎల్కతుర్తికి రానున్నారు. ఇక్కడ సభ నిర్వహణ ఏర్పాట్లు చేపట్టిన తర్వాత తొలిసారి ఎల్కతుర్తికి ఆయన వస్తున్నారు. మధ్యాహ్నం ఎలుకతుర్తికి చేరుకోనున్న కేటీఆర్ బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లను తమ పార్టీ నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. అనంతరం జన సమీకరణకు వాహనాలు సమకూర్చటం, సభ నిర్వహణ ఏర్పాట్లపై నియోజకవర్గాల పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం కేటీఆర్ ఇక్కడ మీడియాతో మాట్లాడుతారు. తర్వాత కేటీఆర్ హనుమకొండ చేరుకుంటారని తెలిసింది. కేటీఆర్ ఎల్కతుర్తి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణ ఏర్పాట్లలో మరింత వేగం పెరిగింది. ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కలపల్లి రవీందర్ రావు, పార్టీ ముఖ్య నేతలు బాలమల్లు నాగుర్ల వెంకటేశ్వర్ రావు, వాసుదేవరెడ్డి, సతీష్ రెడ్డి, కిషన్ రావు, సదానందం తమ పార్టీ నేతలతో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో బహిరంగ సభ సలి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ కూడా సోమవారం ఎల్కతుర్తిని సందర్శించి సభ ఏర్పాట్లను తమ పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. అంతకుముందు ఉదయం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎల్కతుర్తి వద్ద సభ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి పార్టీ నేతలకు కొన్ని సూచనలు చేశారు.



# సర్పంచ్ భిక్షాటన

**పెండింగ్ బిల్లులు చెల్లించాలని..**

అక్షర దర్బార్, పరకాల : పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సర్పంచ్ భిక్షాటన చేశారు. వివరాల్లోకి వెళితే పరకాల నియోజకవర్గం నడికూడ తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు తాను చేసిన అభివృద్ధి పనుల బిల్లులు రాలేదంటూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేసాడు. గత ప్రభుత్వం బిల్లులు వెంటనే విడుదల చేసేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో అప్పుల్లో కూరుకు పోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు.



## రేపు భూభారతి చట్టంపై
# అవగాహన సదస్సు

అక్షర దర్బార్, చిట్యాల : భూభారతి 2025 రెవెన్యూ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు చిట్యాల తహసీల్దార్ హేమ తెలిపారు. ఆమె సోమవారం అక్షర దర్బార్ తో మాట్లాడుతూ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని, కావున రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.



# మహోన్నత వ్యక్తి అంబేద్కర్

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

. అక్షర దర్బార్ చిట్యాల : భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడమే కాకుండా నిరుపేదలకు అణగారిన పేద బడుగు బలహీన వర్గాలకు అన్ని రకాల హక్కులు సౌకర్యాలు అందేలాగా చట్టాలను రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన ప్రతి యువకుడి మీద ఉన్నదని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం చిట్యాల మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ వెలుగు బాలికల గురుకుల పాఠశాల ల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి బీఆర్ అంబేద్కర్ అందరికీ మార్గదర్శకులని అన్నారు. అనంతరం విగ్రహ దాత రిటైర్డ్ డీ డబ్ల్యూఓ చెన్నయ్యను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భిక్షపతి వైస్ ప్రిన్సిపల్ శ్రీజ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి నాయకులు కొమురయ్య చిలుకల రాయకొమురు లక్ష్మణ్ మాజీ



ఎంపిటిసి దబ్బెట అనిల్ అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ పుల్ల ప్రతాప్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- **పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి**
- **ఘనంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం**

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా నడికూడ మండల లోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ద్వితీయ వార్షికోత్సవం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్టీయూ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, శ్రీ సాయి ట్రస్ట్ అధ్యక్షులు వేముల ప్రభావతి హాజరయ్యారు. మండల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, కమిటీ చైర్మన్ కందికట్ల రమ, ఉపాధ్యాయులు దేవా, రాజు కుమార్, సత్యపాల్, విజేందర్, శ్రీదేవి, లక్ష్మీ, సంధ్య, రమేష్, ఆయాలు సరోజన, రమ, సుశీల, అరుణ పాల్గొన్నారు.

# ఆరె కులస్తులు అప్రమత్తంగా ఉండాలి

- **రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ**
- **ఆరె సంక్షేమ సంఘం భవనానికి భూమి పూజ**



అక్షర దర్బార్, పరకాల : హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ లో ఆత్మగౌరవ భవనాలకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఆరె సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ మాట్లాడుతూ ఆరె జాతికి కేటాయించిన భూమిని సంఘం నుండి బహిష్కరణకు గురైన లింగంపల్లి కిషన్ రావు ఆరె కుల సంక్షేమ సంఘం రిజిస్టర్డ్ సంఘమైన ఆరెకుల సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 1202/2001 తో తప్పుడు పత్రాలు సృష్టించి తద్వారా ప్రభుత్వ అధికారులను తప్పుదారి పట్టించి భూమిని కబ్జా చేయాలని చూస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఎస్. దిగంబర్ రావు, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్ రావు, రాష్ట్ర నాయకులు నాగూర్ల శంకర్రావు, వలిగే సాంబారావు,రాజేందర్ పాటిల్, లక్ష్మణరావు, తిరుపతి రావు, నరసింహారావు, జగన్మోహన్, రవీందర్, సుధాకర్, లడే భీమ్ రావు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

అక్షర దర్బార్, పరకాల : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పరకాల పట్టణంలోని ఆరో వార్డు మాజీ కౌన్సిలర్, తెలంగాణ ఉద్యమకారుడు దామెర మొగిలి పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలోని విలీన గ్రామమైన ఆరో వార్డు రాజీపేటలో సోమవారం బిఆర్ఎస్ రజతోత్సవ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి ముద్ర వేసిన కేసీఆర్ ఈనెల 27వ తారీఖున ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు విచ్చేయుచున్నారని ఊరు, వాడ, పల్లె పట్టణం కదిలి రాజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.



## మావోయిస్టులకు
# మరో ఎదురు దెబ్బ

- **ఝార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్**
- **8 మంది మావోయిస్టులు మృతి**

అక్షరదర్బార్, హైదరాబాద్: ఝార్ఖండ్ రాష్ట్రంలో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భద్రతా బలగాలతో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఎన్ కౌంటర్ లో రూ.1 కోటి రివార్డు ఉన్న కీలక నేత సహా 8 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. బొకారో జిల్లా పరిధిలోని లుగు పర్వత ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు, సీఆర్పీఎఫ్ కోబ్రా బెటాలియన్, ఝార్ఖండ్ పోలీసులు సంయుక్తంగా లుగు పర్వత ప్రాంతంలోని లాల్ పానియా వద్ద కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. సోమవారం ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరమైన కాల్పులు ప్రారంభమయ్యాయి. కొంతసేపటి తర్వాత మావోయిస్టులు దట్టమైన అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. అనంతరం భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టగా 8 మృతదేహాలు లభ్యమయ్యాయి. మరణించిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, రూ. కోటి రివార్డు ఉన్న ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్ ను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఝార్ఖండ్ లో అత్యధిక రివార్డు ఉన్న రెండో మావోయిస్టు ప్రయాగ్ మాంఝీ కావడం గమనార్హం. కాగా, ప్రయాగ్ మాంఝీ భార్య జయ మాంఝీని క్యాన్సర్ చికిత్స కోసం వచ్చినపుడు గతేడాది పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆమె చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే.

# పరకాలలో చలివేంద్రం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో పరకాల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద్ కుమార్ పర్యవేక్షణలో పరకాల జయ టాకీస్, థియేటర్ రోడ్డులో పై అధికారుల ఆదేశానుసారం కార్మికులకు, ప్రజలకు ఎండాకాలం దాహార్తిని తీర్చే సదుద్దేశముతో చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీపతి, బిఎంఎస్ సీనియర్ నాయకుడు అడగాని జనార్దన్ రావు, మంద రాజు, దుప్పటి రమేష్, దుప్పటి భరత్ కుమార్, బొచ్చు కుమార్, మారేపల్లి సుధాకర్, బట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

# గంగారం అడవుల్లో షూటింగ్



అక్షర దర్బార్, చిట్యాల : మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన వర్ధమాన గేయ రచయిత దాసరపు నరేష్ రచించిన సిరిమల్లె చెట్టు కింద రాములమ్మ అనే పాటను ములుగు జిల్లా తాడ్వాయి మండలం గంగారం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో చిత్రీకరిస్తున్నారు. నరేష్ గతంలో ఎన్నో పాటలు పలు,యూట్యూబ్ ఛానళ్లకు రాశాడు. పాటలో హీరోగా నాగునాయక్, హీరోయిన్ సత్య ఈషా, విష్ణు మహంకాళి,కెమెరా మెన్ శ్రీరాజు నాగేశ్, ప్రొడ్యూసర్ లకావత్ రాములు సత్తమ్మ వ్యవహరించారు.

# 108 డ్రైవర్ పై వేటు!

## - చర్యలకు ఆదేశించిన డీఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య

అక్షరదర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అక్రమాలకు పాల్పడుతున్న 108 డ్రైవర్ పై వేటు పడింది. శనివారం 'అక్షరదర్బార్' పత్రికలో ప్రచురితమైన 'పేషెంట్ కు రూ.10 వేలు!' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన జిల్లా వైద్య అధికారులు చర్యలకు ఉపక్రమించారు. సోమవారం 108 అంబులెన్స్ డ్రైవర్ పై చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. పరకాల పట్టణంలోని ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులను, వారి బంధువులను భయభ్రాంతులకు గురిచేస్తూ పథకం ప్రకారం ప్రైవేట్ దవాఖానలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాసులకు కక్కుర్తిపడుతూ కొందరు బరితెగించి అమాయకులను నిండా ముంచుతున్నారని, వైద్య వృత్తికే కళంకం తీసుకొస్తున్నారనే భావన స్థానికుల్లో నెలకొంది. 108 అంబులెన్స్ డ్రైవర్ ద్వారా దందా సాగిస్తున్నారు. ఒక్కో పేషెంట్‌కు ప్రైవేట్ దవాఖానలు ఇక్కడి అంబులెన్స్ డ్రైవర్‌కు రూ.10 వేలు కమిషన్ ఇస్తున్నట్లు సమాచారం. వచ్చిన కమిషన్‌లో ప్రభుత్వ దవాఖాన సిబ్బందికి వాటా పంచుతున్నట్లు రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. పరకాల ప్రభుత్వ హాస్పిటల్ నిర్వహణపై హన్మకొండ జిల్లా డీఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య స్పందిస్తూ ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమ వ్యవహారం తన దృష్టికి వచ్చిందని, వారిపై చర్యలు తీసుకుంటున్నామని 'అక్షరదర్బార్' కు చెప్పారు. 108 డ్రైవర్ పై సంబంధిత అధికారులకు కంప్లైంట్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.





పేషెంట్ కు రూ.10 వేలు !

- సర్కార్ దవాఖానలో ఆరుబయటే తూతూమంత్రంగా ప్రథమ చికిత్స
- రోగులను భయపెడుతూ ప్రైవేట్ హాస్పిటళ్లకు తరలింపు
- పరకాల ప్రభుత్వ ఆస్పత్రిలో నయా దందా
- ఠాగూర్ సినిమా సీన్లు ఇక్కడ నిత్యకృత్యం
- అధికారుల తీరుపై మండిపడుతున్న పేషెంట్ల బంధువులు

› 04

108 అంబులెన్స్ డ్రైవర్‌కు కమిషన్ ప్రభుత్వ వైద్యులతో ప్రైవేట్ దవాఖానల కుమ్మక్కు!

దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు పరకాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లు, సిబ్బంది కుమ్మక్కై పేద, మధ్య తరగతి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులను, వారి బంధువులను భయభ్రాంతులకు గురిచేస్తూ పథకం ప్రకారం ప్రైవేట్ దవాఖానలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. 108 అంబులెన్స్ డ్రైవర్‌తో ఈ దందా సాగిస్తున్నారు. ఒక్కో పేషెంట్‌కు ప్రైవేట్ దవాఖానలు అంబులెన్స్ డ్రైవర్‌కు రూ. 10 వేలు కమిషన్ ఇస్తున్నట్లు సమాచారం. వచ్చిన కమిషన్‌లో ప్రభుత్వ దవాఖాన సిబ్బందికి వాటా పంచుతున్నట్లు రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. అయితే.. ఈ దందా మొత్తం ప్రభుత్వ దవాఖాన వైద్యుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఠాగూర్ సినిమాలోని సన్నివేశం పరకాల ప్రభుత్వ ఆస్పత్రిలో నిత్యకృత్యం అయిందనే టాక్ వినిపిస్తోంది.

- అక్షర దర్బార్, పరకాల

అక్షర దర్బార్ voice of the people

19 Apr 2025 - Page 1
https://www.aksharadarbar.com/epaper/clip/13436

అక్షర దర్బార్ దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనం..



# కాంగ్రెస్ పార్టీది రాక్షసపాలన

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

అక్షర దర్బార్ చిట్యాల : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీలను గాలికొదిలి ఆడవారికి ఉచిత బస్సు అని పెట్టి వారి మనోభావాలను దెబ్బతీసి రైతులపై రాక్షస పాలన కొనసాగిస్తోందని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి విమర్శించారు. సోమవారం చిట్యాల మండలం దూత్ పల్లి,లక్ష్మీపురంతండా, ఒడితల, పాశిగడ్డ తండా, గోపాలపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ గెలవక ముందు ఒక్క మాట, గెలిచిన తరువాత ఒక్క మాట మాట్లాడుతూ, దేవుళ్ళ మీద ఓట్లు పెట్టి మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయ మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నది. సర్పంచ్, ఎంపీటీసీల పదవి కాలం పూర్తయి దాదాపు సంవత్సర కాలం పూర్తయింది. కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి ఏడాది వచ్చే దాదాపు 300 కోట్లు ఇప్పటివరకు రాలేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు నేడు బీఆర్ఎస్, కేసీఆర్ నాయకత్వం కోసం చూస్తున్నారని అన్నారు. కార్యకర్తలంతా ఒకే నాయకత్వంలో పార్టీ లైన్లో పని చేయాలని కోరారు. ఏప్రిల్ 27న జరగనున్న బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో జన సమీకరణ చేసి, బహిరంగ సభను విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.



# రాణా ప్రతాప్..
# భవిష్యత్ నీదే..

- పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయ్..
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్ నర్సంపేట : బీజేపీ ప్రధాన కార్యదర్శి నర్సంపేట నియోజక వర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి సోమవారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాణా ప్రతాప్ భవిష్యత్ నీది. పార్టీ బలోపేతానికి నీ శాయశక్తుల కృషి చేస్తున్నావ్ శభాష్... కీప్ ఇట్ అప్. నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికై మరింత కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చూపాలని కోరారు. కార్యక్రమంలో బండి సంజయ్ ని కలిసిన వారిలో బీజేవైఎం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, రాజేందర్ పాల్గొన్నారు



# అంబేద్కర్ యువజన సంఘం ముద్దునూర్ గ్రామకమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, దుగ్గొండి,అంబేద్కర్ యువజన సంఘం ముద్దునూర్ గ్రామకమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతకుమారస్వామి, గౌరవ అధ్యక్షుడిగా ఇనుగాల కృష్ణారెడ్డి, గౌరవ సలహాదారులుగా బొల్లెపెల్లి రాము, గురిమిల్ల రవి,ఉపాధ్యక్షులుగా గురిమిల్ల నిఖిల్,కోయిల అశోక్,ప్రధాన కార్యదర్శిగా గురిమిల్ల శ్రీవర్ధన్,సహాయ కార్యదర్శిగా రేవూరి గోపాల్ రెడ్డి,కోశాధికారిగా బొల్లెపెల్లి వెంకన్న,కార్యవర్గసభ్యులుగా కోయిల సాంబయ్య, ఎండీ బాబు,గురిమిల్ల దేవేందర్,జ్ఞానం విజయ్, బూసచేరాలు,మోటపోతుల కృష్ణ, వావిళ్ళ శ్రీను, కన్నెబోయిన మహేష్, వేములపెల్లి దశరథం, ఎనగంటి అంజిత్, వడ్డెపెల్లి రాజన్న, గురిమిల్ల ప్రభాకర్, రావుల హరిశంకర్ లను ఎన్నుకున్నారు



# వడదెబ్బతో మహిళ రైతు మృతి

## చర్లపాలెంలో ఘటన

అక్షర దర్బార్,తొర్రూరు : వడదెబ్బతో మహిళ రైతు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని చర్లపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాన్ల ప్రేమలత (60) తనకున్న నాలుగు ఎకరాల పొలంలో పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అరబెడుతూ.. ఎండవేడికి తట్టుకోలేక కొనుగోలు కేంద్రంలోనే తుది శ్వాస విడిచారు. మృతురాలికి భర్త, పిల్లలు ఉన్నారు. మరణించిన మహిళా రైతు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# మోకు దెబ్బ జిల్లా కార్యదర్శిగా మేరుగు మల్లేశం గౌడ్



అక్షర దర్బార్, తొర్రూరు : గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన మేరుగు మల్లేశం గౌడ్ ను నియమించినట్లు మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామాక పత్రాన్ని మల్లేశం గౌడ్ కు అందజేశారు. తనను కార్యదర్శిగా నియమించిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, తన ఎన్నికకు సహకరించిన మోకు దెబ్బ గౌరవ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# తాడిచెర్ల పెద్దమ్మ గుడి చైర్మన్ గా ముద్రవేణి సురేష్ ముదిరాజ్



అక్షర దర్బార్, మల్హర్ : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ముదిరాజ్ కుల కులస్తుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ గా ముద్రవేణి సురేష్ ముదిరాజ్ ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా బొంతల శంకర్,ప్రధాన కార్యదర్శి ఆకుల ఓదెలు, కోశాధికారిగా ఆకుల సదానందం, డైరెక్టర్లుగా చిగిరి క్రాంతికుమార్, తిప్పని రాజయ్య, ఆకుల ఓదెలు, గంగుల ఓదెలు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్ద మనుషులు ఆకుల పర్వతాలు, ఆకుల నరసింగం, గోస్కుల లక్ష్మయ్యఆకుల స్వామి, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ బొనగరి ఓదెలు ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజేందర్ పాల్గొన్నారు.

# న్యాయం అందేలా చూడండి

## ఎస్సీ కమిషన్ మెంబర్ ను కలిసిన రామిళ్ల



అక్షర దర్బార్,కాటారం:కౌలు రైతు ఆత్మహత్య ఎక్స్ గ్రేషియా లిస్టో తన తండ్రి రామిళ్ల మల్లయ్య పేరును తొలగించి అవకతవకలకు పాల్పడ్డారని తమ కుటుంబానికి న్యాయం అందేలా చూడాలని కాటారం మండలకేంద్రానికి చెందిన రామిళ్ల రాజబాపు జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రం ను కోరారు. ఆదివారం రామగుండంలోని ఎన్టీపీసీ గెస్ట్హౌజ్లో వడ్డేపల్లి రామచంద్రంను కలిసి రాజబాబు తన గోడుని విన్నవించుకున్నారు.కౌలు రైతు ఆత్మ హత్య ఎక్స్ గ్రేషియా లిస్టో తన తండ్రి పేరు వచ్చినట్లుగా ప్రభుత్వం నుండి లిస్ట్ వచ్చినప్పటికీ కలెక్టరేట్లోని లిస్ట్ నుండి పేరుని మాయం చేశారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. తాను ఎస్సీ అయినందు వల్లనే అన్యాయం జరిగిందని వెంటనే న్యాయం అందేలా ప్రత్యేక చొరవ చూపాలని రాజబాపు కోరాడు.



# పోలీస్ క్రీడాకారులకు ప్రోత్సాహం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గత మార్చిలో మధ్యప్రదేశ్ ఇండోర్లో జరిగిన 18వ జాతీయ పోలీస్ షూటింగ్ (స్పోర్ట్స్) ఛాంపియన్ షిప్ లో తెలంగాణ పోలీస్ తరపున ప్రాతినిధ్యం వహించి మూడు వందల మీటర్ల మహిళా జట్టు విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సుబేదారి ఏఎస్ఐ సువర్ణను వరంగల్ పోలీస కమిషనర్ సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తు కాలంలో ఈ క్రీడలో రాణించేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని సువర్ణకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదరపు డీసీపీ రవి పాల్గొన్నారు.



# మేడిపల్లి టోల్ ప్లాజాలో ఎక్స్ ట్రా కటింగ్..

- మేడిపల్లి టోల్ ప్లాజా వద్ద అధిక వసూళ్ల పర్వం
- వాహనాదారుల ఖజానాకు చిల్లుపడుతున్న తీరు
- రోజుకి వేలల్లో అధిక ఛార్జీల పేరుతో దండుకుంటున్న వైనం
- లబోదిబోమంటున్న వాహనాదారులు
- చక్రం తిప్పుతున్న టోల్ గేట్ నిర్వాహకులు
- పట్టించుకోని సంబంధిత ఎన్ హెచ్ఏ అధికారులు

అక్షర దర్బార్,కాటారం :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి జాతీయ రహదారి 353C పై ఏర్పాటు చేసిన టోల్ గేట్ నిర్వాహకులు అదనంగా దోచుకుంటున్నారు.వచ్చిపోయే వాహనాదారులకు అడ్డదిడ్డంగా అమౌండ్ కట్ చేస్తూ చుక్కలు చూపిస్తున్నారు.ఫాస్టాగ్ ద్వారా కట్ అయిన వెంటనే మళ్లీ అమౌంట్ కట్ అవుతుండడంతో ఇదెక్కడి వసూళ్లరా బాబూ అంటూ వాహనాదారులు తలలు పట్టుకుంటున్నారు.అటు వెళ్లడమే ఆలస్యం వెంటనే టకీ..టకీమని మేసేజ్ వస్తుండగా ఇదేంటని మొబైల్ చూసుకోవడంతో మళ్లీ అమౌంట్ కట్ అయినట్లుగా మెసేజ్ వస్తుండడంతో వాహనదారులు హవాక్కవుతున్నారు.కాగా ఎవరైనా వాహనాదారుడు తిరిగి వచ్చి ప్రశ్నించినట్లయితే మాకేం తెల్వదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ అక్కడి సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నట్లుగా తెలుస్తోంది.దీనిపై ఇది వరకే నేషనల్ హైవే



అథారిటీ అధికారులకు కొందరు వాహనాదారులు విన్నవించుకున్నప్పటికినీ అక్కడి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో వాహనాదారులు చేసేదేం లేక మిన్నకుండి పోతున్నామని చెబుతున్నారు.

### కావాలనే కట్ చేస్తున్నారా..?

జాతీయ రహదారిపై సాధారణంగా కారు లాంటి ఫోర్ వీలర్ వెహికిల్ అయితే రూ. 30 వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు రూ.15లు టోల్ గేట్ నిర్వాహకులు వసూలు చేస్తుంటారు.అలాగే పెద్ద వాహనాలైన లారీలు,ప్రైవేట్ బస్సులకు రూ.170 వెళ్లేటప్పుడు, రూ.85 వచ్చేటప్పుడు వసూలు చేస్తున్నారు.ఇలా నిత్యం మేడిపల్లి టోల్ గేట్ గుండా నిత్యం వేలాది వాహనాలు వెళ్తుండగా ఎక్స్ట్రా అమౌంట్ కట్ అవుతుండడంతో కావాలనే కట్ చేస్తున్నారా అనే అనుమానాలు అందరిలో వ్యక్తమవుతున్నది.ఫాస్టాగ్ ద్వారా కట్ అవుతుండడంతో కట్టైన అమౌంట్ నార్మల్ మెసేజ్ తో చూపిస్తుండగా ఒక్కసారే కట్ అయిందని భావిస్తున్న వాహనాదారులు చూసిచూడనట్లుగా వెళ్లిపోతుండగా మరోసారి కట్ అయిన అమౌంట్ మెసేజ్ దాని వెంటనే వస్తుండడంతో చూడకుండా వెళ్లిపోతున్నట్లుగా సమాచారం.ఇలా

### సాఫ్ట్ వేర్ సమస్యతోనే..

**సాఫ్ట్ వేర్ ప్రాబ్లంతోనే మేడిపల్లి టోల్ ప్లాజా వద్ద ఎక్స్ ట్రా అమౌంట్ కట్ అవుతున్నాయి.కట్ అయినట్లుగా ఎవరైనా వాహనాదారులు వచ్చి ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే అమౌంట్ రీఫండ్ చేస్తున్నాం.మరి కొన్ని రోజుల్లో సాఫ్ట్ వేర్ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.ఎవరైనా కట్ అయినట్లు వస్తే కచ్చితంగా మళ్లీ రీఫండ్ చేస్తాం.**

**- మునీర్, టోల్ ప్లాజా మేనేజర్**

నిత్యం కార్ల లాంటి ఫోర్ వీల్ వెహికిల్స్ సగంలో సగం సుమారు 500 వెహికిల్స్ వెళ్లినట్లుగా అంచనా వేసుకున్న రూ.30 చొప్పున అంటే రోజుకు రూ.15వేలు అదనంగా దోచుకుంటున్నట్లుగా తెలుస్తోంది.ఇక ఇసుక లారీలు నిత్యం 2000 నడుస్తుండగా అందులో ఓ 200 లారీలకు గానూ రూ. చొప్పున వేసుకున్న రూ. 34 వేలు అవుతున్న తీరు ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.కార్ల లాంటి వాహనాదారులు తిరిగి వస్తే రీఫండ్ చేసే అవకాశమున్నప్పటికినీ లారీలు ఒక్కసారి వెళ్తే తిరిగి రాని పరిస్థితి ఉండడంతో టోల్ గేట్ నిర్వాహకులకు అదనపు కటింగ్స్ కాసులు కురిపిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.

### ఆది నుంచి టోల్ పై ట్రోల్స్

మేడిపల్లి వద్ద గల టోల్ గేట్ పై ఆది నుంచి ట్రోల్స్ నడుస్తూనే ఉన్నాయి.టోల్ గేట్ నిర్మాణం సరియైన విధంగా నిర్మించలేదని ఇరుకుగా ఉండడంతో పెద్ద పెద్ద వాహనాలకు ఇబ్బందిగా మారిందని పలువురు వాపోతున్నారు.అలాగే సూచిక బోర్డులతో పాటు టోల్ గేట్ వద్ద సైతం రోడ్డు గుంతలుగా ఉండడంతో వచ్చి పోయే వాహనాదారులు అసహనానికి గురవుతున్నారు.పేరుకే టోల్ గేట్ మాదిరిగా ఉందని దానికి అనుగుణంగా ఉండాల్సిన అన్ని సౌకర్యాలు శూన్యమని స్థానిక మండలాల వాహనదారులు ఆరోపిస్తున్నారు.అలాగే ఇసుక లారీల దాష్టీకానికి జాతీయ రహదారి ధ్వంసమై రైలు పట్టాల మాదిరి దర్శనమిస్తున్న టోల్ ప్లాజా నిర్వాహకులు పట్టించుకోవట్టేదని పలువురు సోషల్ మీడియా వైరల్ చేసిన దాఖలాలు ఉన్నాయి.ఇలా టోల్ గేట్ నిత్యం వివాదాలకు కేంద్రంగా మారుతున్నప్పటికినీ సంబంధిత నేషనల్ హైవే అధికారులు కనీసం కన్నెత్తి చూడట్లేదని వాహనాదారులు విమర్శలు గుప్పిస్తున్నారు.

# స్టార్ టీచర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

అక్షరదర్బార్, హనుమకొండ: స్టార్ టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హన్మకొండ గోపాల్ పూర్ కేజీరెడ్డి కన్వెన్షన్స్ లో జరిగిన ఈ నూతన కమిటీ అధ్యక్షుడిగా పరిపూర్ణాచారి, ప్రధాన కార్యదర్శిగా బిల్ల రఘునాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శరవణ్, కోశాధికారిగా బానోత్ కృష్ణ, ఆడిటర్ గా అనిల్ కుమార్, ఏకాంబ్రం, సలహా దారులుగా కామిడి సతీష్ రెడ్డి, కార్యదర్శిగా బాపు ఎన్నికైనట్లు నకిరెడ్డి మహేందర్ రెడ్డి, సుధాకర్ రాథోడ్ తెలిపారు.





నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టుబడిన సిబ్బంది

# కలకలం

- నాలుగు జిల్లాల్లో ఏసీబీ మెరుపు దాడులు
- ఏసీబీ వలకు చిక్కిన అధికారులు, ఉద్యోగులు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఐ, రంగారెడ్డి జిల్లాలో డీఈఈ
- జనగామ జిల్లాలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్
- నిజామాబాద్ జిల్లాలో సీనియర్ అసిస్టెంట్
- ఏడుగురిని అరెస్టు చేసిన ఏసీబీ

అక్షరదర్బార్, వరంగల్ :
అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు తమ దాడులను మరింత ఉధృతం చేశారు. సోమవారం ఒకే రోజు రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో మెరుపు దాడులు జరిపారు. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులకు వలకు చిక్కిన వారిలో ఒక పోలీసు ఇన్ స్పెక్టర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ), రెవెన్యూ ఇన్ స్పెక్టర్ (ఆర్ఐ), సీనియర్ అసిస్టెంట్ తోపాటు, ఇద్దరు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, ఓ ఓ టీవీ ఛానల్ రిపోర్టర్ ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్ లో రూ. లక్ష లంచం తీసుకుంటూ ఇన్ స్పెక్టర్ సోమ సతీష్ కుమార్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ఆయనతో పాటు ఈ వ్యవహారంలో మధ్యవర్తిగా వ్యవహరించిన బిగ్ టీవీ రిపోర్టర్ మిట్టపల్లి గోపి కూడా ఏసీబీ అధికారుల వలకు చిక్కాడు. ఇన్ స్పెక్టర్ సతీష్ భూమి కేసులో రూ.4 లక్షల లంచం డిమాండ్ చేశాడు. రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు సీఐ సతీష్ మధ్యవర్తి రిపోర్టర్ సహా అడ్డంగా దొరికిపోయారు. సతీష్, గోపిని ఏసీబీ అధికారులు అరెస్టు చేసి కోర్టులో హాజరపరిచారు.

### - రంగారెడ్డి జిల్లాలో...

రంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శనం రఘు సాయంత్రం లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు ఓ పని విషయమై ఆయన లక్ష 30000 డిమాండ్ చేశాడు హౌ టు సోర్సింగ్ పద్ధతిన ఈ మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్లు వి రాకేష్ వి సురేష్ ద్వారా లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

### - సీనియర్ అసిస్టెంట్

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పంచాయతీరాజ్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస శర్మ రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పని చేసి పెట్టేందుకు ఓ వ్యక్తిని శ్రీనివాస్ శర్మ రూ.7500 డిమాండ్ చేశాడు. సోమవారం రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పన్ని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసశర్మను పట్టుకున్నారు. అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.

### - జనగామ జిల్లాలో...

జనగామ జిల్లా చిల్పూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. రెవెన్యూ ఇన్ స్పెక్టర్ వినయ్ కుమార్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. భూ సర్వే కోసం ఆర్ఐ వినయ్ కుమార్ డబ్బు డిమాండ్ చేశాడు. సోమవారం రూ.26 వేలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అనంతరం వినయ్ ను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు కోర్టులో హాజరు పరిచారు. ఇటీవలే జనగామ జిల్లాలో స్టేషన్ ఘనపురం సబ్ రిజిస్ట్రార్ ఏసీబీ అధికారుల వలకు చిక్కిన విషయం తెలిసిందే. తాజాగా చిల్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోవడం చర్చనీయాంశమైంది.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915